ఏక్ దం న్యూస్
సమగ్ర తెలుగు దినపత్రిక
8790055545

ఏక్ దం న్యూస్ తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేఖరులు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాష పై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నాము.

కావలసిన ప్రాంతాలు

కరీంనగర్ : కరీంనగర్-1, కరీంనగర్-2, గంగాధర, గన్నేరువరం, రామడుగు, చొప్పదండి, చిగురుమామిడి, కొత్తపల్లి, తిమ్మాపూర్, మానకొండూర్
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, ఎలిగేడు, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్, గోదావరిఖని టౌన్, మంథని, ధర్మారం
రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల, వేములవాడ రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట్, వీర్నపల్లి, తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఇల్లంతకుంట, బోయినిపల్లి, చందుర్తి, రుద్రంగి, గంభీరావుపేట
జగిత్యాల : జగిత్యాల టౌన్, రాయికల్, మేడిపెల్లి, సారంగాపూర్, బుగ్గారం, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్, గొల్లపల్లి, పెగడపల్లి, ధరపురి, వెల్గటూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి, కథలాపూర్, బీర్పూర్, మెట్‌పల్లి
హుజూరాబాద్ : హుజూరాబాద్ టౌన్, శంకర్‌పట్నం, సైదాపూర్, వీణవంక, జమ్మికుంట, ఇల్లందుకుంట,
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఏక్ దం న్యూస్
సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 08 ఏప్రిల్ 2025 | తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 05 | పేజీలు 04

# కరీంనగర్ జిల్లాలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఇటుక బట్టీలు






- ❖ అనుమతులు లేకుండానే బట్టీలు నిర్వహణ
- ❖ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం
- ❖ అధికారుల పర్యవేక్షణ కరవు
- ❖ సిండికేట్ మాఫియాగా బట్టీల వ్యవస్థ
- ❖ పర్యావరణ నియంత్రణ లేకుండా కాల్చడాలు

ఏక్ దం న్యూస్, కరీంనగర్:
జిల్లాలోని పలు మండలాల్లో ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా, నియంత్రణ లేకుండా ఇటుక బట్టీలు గాలికొద్దీ కొనసాగుతున్నా అధికారుల తీరులో ఉదాసీనత కనిపిస్తోంది. గ్రామ పంచాయతీలు, రెవెన్యూ, ఇరిగేషన్, భూగర్భ జలాలు, లేబర్, విద్యుత్ శాఖల అనుమతులు లేకుండానే కొన్ని ఇటుకబట్టీలు నడుస్తున్నాయి. అంతేకాకుండా పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి లేకుండా కాల్చడం వల్లన స్థానిక ప్రజలకు అనేకమైన శ్వాసకోశ వ్యాదులు, ప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సిండికేట్ వ్యవస్థలా ఏర్పడిన బట్టీలు, అధికారులకు ముడుపుల దెబ్బతో నియమాలు తుడిచిపెట్టేస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన రాయితికి ఎగనామం పెడుతూ, ధనార్జనే ధ్యేయంగా బట్టీలను నడుపుతున్నారు. ప్రజలు, స్థానిక నాయకులు ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని, పర్యావరణం, ప్రజారోగ్యం కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇటుక బట్టీ వల్ల రైతులకు, ప్రజలకు అధిక నష్టం

కరీంనగర్ జిల్లా పరిధిలోని పలు మండలాల్లో ఇటుక బట్టీలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పి.వి.హెచ్. బట్టీ యజమాని వెంగల్ రావు యాజమాన్యంలో నడుస్తున్న బట్టీ పక్కనే ఉన్న వ్యవసాయ పొలాలకు తీవ్ర నష్టం కలుగుతున్నది అని ఈ బట్టీ నుండి వెలువడుతున్న ధూళి, దుమ్ము, పొగ వలన పంటలకు తెగుళ్లు సోకుతున్నాయి. బూడిద, పొగ వరి పంటలపై పడటం వలన పంటలు నష్టపోతున్నారు. ఇది రైతులకే కాకుండా వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు కూడా ముప్పుగా మారింది. అంతేకాకుండా, ఆ బట్టీకి ఆనుకొని ఉన్న కాలనీల్లో ఉన్న తాగునీటి నిల్వల్లోకి బట్టీ బూడిద పడిపోవడం వలన స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రంగా ఉండగా, ఇలాంటి నీటిని తాగడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నది. అదనంగా, ఇటుక బట్టీలో అస్సాం, ఒరిస్సా రాష్ట్రాల నుండి చిన్నారులను తీసుకువచ్చి, వారితో శారీరక శ్రమ (వెట్టి చాకిరి) చేయిస్తున్నారని, వారికి కనీస మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్లు లేకుండా జీవించేటట్లు చేస్తున్నారు. ఈ పరిస్థితిని ప్రశ్నించినపుడు బట్టీ యజమాని ప్రజలను బెదిరిస్తున్నాడని అని అన్నారు, వారిపైన చట్ట పరమైన చర్యలు తీస్కొని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరకస్తు ఇచ్చాను అని అన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు క్యా దాసి ప్రభాకర్

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




ఏక్ దం న్యూస్ కరీంనగర్, ఏప్రిల్ 7 :
కరీంనగర్ పట్టణంలోని అశోక్ నగర్ పరిధిలో ఉన్న బొమ్మ

మిగతా 2లో..

# వసుద ట్రైడర్స్ జీఎస్టీ బిల్లు లేకుండా విక్రయాలు?

**- లక్షలలో విక్రమాలు వినియోగదారుల ఆగ్రహం**

**- టాక్సీ చూపించకుండా పెద్దఎత్తున ప్రభుత్వానికీ గండి**




**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

నగరంలోని ప్రముఖ గృహోపకరణాల విక్రయ సంస్థ వసుద ట్రైడర్స్ పై జీఎస్టీ ఉల్లంఘన ఆరోపణలు వెలువడ్డాయి. సంస్థ యజమాన్యం జీఎస్టీ బిల్ లేకుండా వస్తువులను విక్రయిస్తున్నట్లు పలువురు వినియోగదారులు ఆరోపించారు. వినియోగదారుల ప్రకారం, సంస్థ వారు కొనుగోలు చేసిన వస్తువులపై సరైన బిల్లు ఇవ్వకుండా, నగదు లావాదేవీలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (GST) చట్టానికి స్పష్టమైన విరుద్ధం. GST సర్వీసెస్ ట్యాక్స్ చట్టం ప్రకారం, 20 లక్షలకుపైగా టర్నోవర్ కలిగిన వ్యాపార సంస్థలు తప్పనిసరిగా జీఎస్టీ నమోదు చేయించుకుని, ప్రతి లావాదేవీకి బిల్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వివరాలకు వెళితే కరీంనగర్ పట్టణంలోని గాంధీనగర్ నుంచి టవర్‌కు వెళ్లే దారిలో వసుధ ట్రేడర్స్ షాపుదారులు ఎలాంటి బిల్లు లేకుండా లావాదేవీలు కొనసాగిస్తున్నారని బాధితుడు సంపత్ అశోక్ తెలిపాడు ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ ఇంటి అవసరాల నిమిత్తం నూనె ప్యాకెట్లు కొనుగోలు చేయడం జరిగింది, దానికిగాను నేను బిల్లు అడగగా ఇక్కడ బిల్లులు ఇవ్వరని నీ ఇష్టం ఉంటే తీసుకో లేకుంటే లేదు అని బిల్లు లేదంటూ దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యకర మాటలు మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారు ఒక కస్టమర్ పై దురుసుగా ప్రవర్తించిన షాప్ యజమాన్యపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అధికారుల స్పందన:**

ఈ ఆరోపణలపై సంబంధిత కమర్షియల్ ట్యాక్స్ శాఖ స్పందిస్తూ, 'సూచన వచ్చిన వెంటనే దర్యాప్తు ప్రారంభిస్తాం. ఎవరైనా జీఎస్టీ ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలితే, చట్టపరమైన చర్యలు తప్పవు అని తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




చౌరస్తా, నాకా చౌరస్తాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సోమవారం నాడు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ చలివేంద్రాలు కీ.శే. గొట్టిముక్కల అనసూయ సత్యనారాయణ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయబడ్డాయి. చలివేంద్ర ప్రారంభ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "వేసవి తాపానికి ప్రజలు ఇబ్బందులు పడకుండా, తాత్కాలిక ఉపశమనం కలిగించే విధంగా ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సత్కార్యంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరియు మాజీ కార్పొరేటర్లు గొట్టిముక్కల ఉమారాణి, వెంకటరమణ, వంగల పవన్, దురిశెట్టి అనూప్, బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ తణుకు సాయి, డివిజన్ ప్రముఖులు బీజేపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదవారికి కడుపునిండా సన్న బియ్యంతో భోజనం



**- గిరిజన కుటుంబంలో సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఏక్ దం న్యూస్, కొనరావుపేట, ఏప్రిల్ 7 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందడుగుగా, రాష్ట్రంలోని ప్రతి పేదవాడికీ నాణ్యమైన సన్న బియ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి స్పందనగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం జై సేవాలాల్ తండాలో, గిరిజన బిడ్డ ఇస్లావత్ మధుకర్ ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా వెళ్లి, కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యంపై స్పందన ఎలా ఉందని తండా వాసులను కూడా వివరంగా విచారణ చేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంచినప్పుడు పెద్దగా ఆసక్తి ఉండేది కాదని, కానీ ప్రస్తుతం అందుతున్న సన్న బియ్యం నిజంగా ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తండా వాసులు మాట్లాడుతూ, అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా వ్యవస్థను ఇంకా ఉపయోగించుకుంటున్నామని, తమకు అందించిన పథకాల కోసం ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఇతర డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు





**ఏక్ దం న్యూస్, మానకొండూర్, ఏప్రిల్ 7:**

బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు సోమవారం రోజు మానకొండూరులోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ ఆయనను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా జివి రామకృష్ణారావును గజమాలతో సత్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, "జివి రామకృష్ణారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తి కోరుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం అనిల్ కుమార్ గౌడ్ (జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్), బండారు వేణు (మాజీ కార్పొరేటర్), తాళ్లపల్లి శేఖర్ గౌడ్ (మానకొండూరు మాజీ జడ్పీటీసీ), అడప శ్రీనివాస్ (మండల యువజన అధ్యక్షుడు),యాదగిరి (మాజీ మండల అధ్యక్షుడు), సీనియర్ నాయకులు నెల్లి శంకర్, గడ్డం నాగరాజు, మరియు మానకొండూరుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి బాలుడికి తీవ్ర గాయాలు...

**- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు..**

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి నాణ్యమైన వైద్యం అందించాలంటూన్న కుటుంబ సభ్యులు..**



**ఏక్ దం న్యూస్, చిగురుమామిడి:**
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కరెంట్ షాక్ తగిలి ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఈనెల 5న శనివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గుల్ల రాజు కుమారుడు గూళ్ళ చరణ్(9) గ్రామపంచాయతీ పక్కన కడారి నర్సయ్య ఇంటి వద్ద సాయంత్రం క్రికెట్ అడుకుంటున్న సమయంలో బాలు వెళ్లి నర్సాయ్య ఇంటిపై పడింది. వెంటనే ఇద్దరు పిల్లలు బిల్డింగ్ పైకి బాల్ తెచ్చేందుకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు 33/11 కెవి విద్యుత్ లైన్ వైర్లు తగలి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న బాలుడిని చూసిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. హుస్నాబాద్ నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, అక్కడి నుండి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. బాలుడి, కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమ కుమారుడికి మరింత ఖరీదైన వైద్యం ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే తన కుమారుడికి ప్రమాదం జరిగిందని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని బాలుడు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరో ప్రమాదం జరగకముందే లూజ్ వైర్లను, బిల్డింగ్లపై ప్రమాదకరంగా ఉన్న వైర్లను, గ్రామాల్లో ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వికలాంగుడికి మూడుచక్రాల స్కూటీ అందజేసిన మాజీ జెడ్పిటిసి శ్రీకుమార్

**- గ్రామస్థుల అభినందనలు**

**ఏక్ దం న్యూస్, కొనరావుపేట్, ఏప్రిల్ 7 :**
కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన వికలాంగుడు బాదవేని శ్రీనివాస్‌కు మూడు చక్రాల స్కూటీని మాజీ జెడ్పిటిసి సభ్యుడు చెన్నమనేని శ్రీకుమార్ స్వయంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల్లో హర్షాతిరేకాలను కలిగించింది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌కు ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉండగా, జీవనోపాధి కోసం టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ కష్టాలతో జీవనం సాగిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకుమార్ తన వ్యక్తిగత సహాయంగా మూడు చక్రాల స్కూటీని అందజేయడం జరిగినది. శ్రీకుమార్ సేవాభావానికి గుర్తుగా గ్రామస్థులు ఆయనను శాలువాతో కప్పి, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఉప్పుల దేవాలక్ష్మి శంకర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కాషవేణి మహేష్, మాజీ ఎంపిటీసీ మమత మహేష్, మాజీ



ఉపసర్పంచ్ నాగరాజు, మాల సంఘం అధ్యక్షుడు రాజయ్య సుమన్, గణేష్, అంజయ్య, వంగాల శ్రీనివాస్, దావీదు, కాంతయ్య, దేవమల్లయ్య, ఉప్పుల సార దేవయ్య, ఎరవెల్లి కిషన్, మాసం జనార్ధన్, కుంటెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలు మండల స్థాయి ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ రహదారి అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోండి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన కాలనీ వెల్ఫేర్ సంఘం**

**ఏక్ దం న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 7:**
శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసలుగా విస్తరించి, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ, స్థానిక కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ – హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీపంలోని 8వ డివిజన్ అల్లునూరులో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలనీ, పట్టణ ప్రారంభ ప్రాంతంగా మరియు నగరపాలక సంస్థకు ముఖ ద్వారంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంతో పాటు హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, వినాయక నగర్, చేపల కాలనీ, తమిళ కాలనీలకు రాకపోకలలో ప్రధాన పాత్ర పోషించే ఈ రహదారి గత 40 సంవత్సరాలుగా అభివృద్ధిని చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ రహదారి కేవలం 10 అడుగుల వెడల్పుతో, చెట్లు, పిచ్చి మొక్కలతో నిండి ప్రమాదకరంగా మారిందని, రాత్రివేళ వీధిదీపాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ ప్రాంతంలో ఎస్ఆర్ఎస్పి కార్యాలయాలు, విద్యుత్ సబ్ స్టేషన్,



పేఅండ్ అకౌంట్ ఆఫీస్, బీసీ హాస్టల్, మానసిక వికలాంగుల పాఠశాల, పలు దేవాలయాలు వంటి అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నా రోడ్డు పరిస్థితి మాత్రం దారుణంగా ఉందన్నారు, కనీసం తక్షణ చర్యల కింద చెట్లను తొలగించి, మట్టిరోడ్డునైనా వేయండి అంటూ వారు విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా అధికారులకూ, ప్రజా ప్రతినిధులకూ ఫిర్యాదు చేసినా స్పందన లేదని చెప్పారు. భవిష్యత్ నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, ఈ రహదారిని రెండు వరుసల రోడ్డుగా, సెంట్రల్ లైటింగ్‌తో అభివృద్ధి చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**- పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణాప్రతాప్ పిలుపు**


**ఏక్ దం న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 7:**
ఉస్మానియా యూనివర్సిటీకి అర్ధమయ్యే అరుణ తార, ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమానికి సంకేతంగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను విస్తృతంగా నిర్వహించాలని పీడీఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణాప్రతాప్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పీడీఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ల




ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ 'జార్జిరెడ్డి విద్య, వైద్యం, ఉపాధి అందరికీ లభించాలనే స్వప్నంతో సమసమాజ స్థాపనకోసం ఉద్యమించారు. పేద, బడుగు విద్యార్థుల హక్కులకోసం ఆయన పోరాడారు అని గుర్తుచేశారు. విద్యార్థుల మధ్య జాతి, మత భేదాలు తొలగించాలనే సంకల్పంతో జార్జిరెడ్డి స్థాపించిన ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అనంతరం పీడీఎస్‌యుగా రూపాంతరం చెంది దేశవ్యాప్తంగా విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని తెలిపారు. 1972 ఏప్రిల్ 14న, ఉస్మానియాలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జార్జి రెడ్డిపై మతోన్మాద శక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు వివరించారు. "జార్జిని హతమార్చినవారు ఆయన ఆలోచనలని అడ్డుకోలేకపోయారు. ఆయన స్ఫూర్తి నేటికీ విద్యార్థుల పోరాటాలకు మార్గదర్శిగా నిలుస్తోంది" అని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం, యూజీసీ నిబంధనల మార్పు వంటి చర్యల ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్లకు తాకట్టు పెడుతోంది. మతోన్మాదత, విద్వేషాలు రెచ్చగొట్టే చర్యల్ని ప్రజలు తిప్పికొట్టాలి" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ, జిల్లా నాయకులు కొయ్యడ బాబు, ఎండీ అస్లాం, తళ్లపల్లి రమేష్, నవీన్, రాజేష్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి

## కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి



**ఏక్ దం న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 7:**
రాష్ట్రవ్యాప్తంగా విద్యా హక్కుల పరిరక్షణ కోసం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సంఘం తరపున పాఠశాలల బకాయి ఫీజుల నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాలలో ప్రజావాణి కార్యక్రమాల్లో వినతిపత్రాలు అందజేయడం జరిగింది. ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, బీ ఏ ఎస్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 180కి పైగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సుమారు 25,000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. కానీ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఈ పాఠశాలలకు బకాయి ఫీజులు చెల్లించకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎస్సీ హాస్టల్ సీట్లు 12,000, డే స్కాలర్ సీట్లు 6,000, ఎస్టీ విద్యార్థులకు 7,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పటివరకు రూ.200 కోట్ల బకాయి నిధుల్లో కేవలం రూ.50 కోట్లు మాత్రమే విడుదల అయ్యాయి, మిగిలిన రూ.150 కోట్లకు మంజూరుపై స్పష్టత లేదని ఆయన వివరించారు. ఇది విద్యా వ్యవస్థపై గొడ్డలి పెట్టు పెట్టినట్లే. ప్రతి పాఠశాలలో చదువుతున్నది హరిజన, గిరిజన పిల్లలే కావడంతో, ఇలాంటి తారతమ్యాన్ని చూపడం అన్యాయం. ప్రభుత్వం వెంటనే మిగిలిన నిధులను విడుదల చేయాలి లేదా ఈ పాఠశాలల నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి అని యాదగిరి శేఖర్ రావు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బిల్డింగ్ రెంట్లు, ఉపాధ్యాయుల జీతాలు, హాస్టల్ అవసరాలకు తీసుకున్న అప్పులు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని, సంబంధిత మంత్రులను కలిసినప్పటికీ ఎటువంటి స్పష్టత రాకపోవడంతో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు.

## రాజమహాలక్ష్మి సేవ సమితి ఆధ్వర్యంలో బాలికలకు నోట్ బుక్స్, బియ్యం పంపిణీ



**ఏక్ దం న్యూస్ కరీంనగర్, ఏప్రిల్ 7:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ వెస్లీ హై స్కూల్లో చదువుతున్న బాలికలకు రాజమహాలక్ష్మి సేవ సమితి ఆధ్వర్యంలో బాలికలకు నోట్ బుక్స్, పెన్నులు మరియు స్నాక్స్‌ను పంపిణీ చేయడంతో పాటు, ఈస్టర్ పండుగ సందర్భంగా 25 కేజీల బియ్యం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం రోషిని మరియు అక్షయ జన్మదినం సందర్భంగా చేపట్టారని సంస్థ చైర్మన్ పురేళ్ల సరోజ తెలిపారు. "ప్రతి సంవత్సరం చిన్నారులకు ఏదైనా సహాయం చేయడం నాకు సంతృప్తిని కలిగిస్తుంది. రాబోయే రోజుల్లో స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంకా ఎక్కువగా తోచిన సహాయం చేయాలనే ఆశయంతో ఉన్నాను," అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు దేవ పాల్, మౌనిక తో పాటు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. బాలికలు సేవా కార్యక్రమంతో ఆనందం వ్యక్తం చేశారు.

## కేసిఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే బండి చదువుతున్నట్లు ఉంది

**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు. బండి వాఖ్యలను చేస్తుంటే కేసీఆర్ రాసి పంపిన స్క్రిప్ట్‌ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్‌లోని గల్లీలో ఉన్న బీజేపీ ఆఫీస్‌లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కేసీఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండికి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్‌తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బీజేపీ అధ్యక్షుడు కావాలని కేసీఆర్, బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరంలేదు కానీ మానాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బీసీ రిజర్వేషన్‌కు శాసనసభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్‌చేశారు. జాతీయ పార్టీ అయిన బీజేపీలో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ, జీడీ రమేష్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బీసీ గళం

**- ఆమరణ దీక్షకు మద్దతు కూడగడుతున్న జక్కని సంజయ్**



**ఏక్ దం న్యూస్, న్యూఢిల్లీ :**
బీసీల హక్కుల సాధన కోసం ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్వర్యంలో తీవ్ర స్థాయిలో పోరాటం కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఉద్యమం ఉద్ధృతంగా సాగుతోంది. బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు జక్కని సంజయ్ కుమార్ నాయకత్వంలో ఢిల్లీలో గత నెల నుంచే పోరాటం కొనసాగుతుండగా, బీసీ నేత బత్తుల సిద్ధేశ్వర పటేల్ ఏప్రిల్ 1 నుంచి ఆమరణ దీక్ష చేపట్టారు. నేటికీ ఇది ఏడవ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆందోళన వ్యక్తమవుతోంది అని ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయంలో మాజీ ఎంపీ ఉదిత్ రాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఢిల్లీ మాజీ హోంమంత్రి సౌరవ్ భరద్వాజ్, జేడీయూ కార్యాలయంలో జాతీయ కార్యదర్శి మహేష్ కుమార్ యాదవ్, ఆజాద్ సమాజ్ పార్టీ, టాక్సీ ఆటో అసోసియేషన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రవి రాథోడ్ నేతలను కలిసి బీసీ ఆజాది దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "బీసీల ప్రధానిగా చెప్పుకునే నరేంద్ర మోడీకి బీసీ సమస్యలు కనిపించవు. ఆయనకు ఈడబ్ల్యూఎస్ బిల్లు, వక్ఫ్ బోర్డు బిల్లు, విద్యాహక్కు చట్టం, కార్పొరేట్ సంక్షేమం మాత్రమే ప్రాధాన్యం. బీసీలకు మాత్రం న్యాయం లేదు," అని విమర్శించారు. అలాగే, "దేశ చరిత్రలో బీసీ కమిషన్లపై మొదటిసారి బీజేపీ ప్రభుత్వం 10వ తరగతి ఫెయిల్ అయిన వ్యక్తిని కమిషన్ చైర్మన్‌గా పెట్టింది. ఇది బీసీల పట్ల వారి మనస్సులో ఉన్న ధిక్కారాన్ని సూచిస్తుంది" అని తెలిపారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అలాగే ఇతర తెలంగాణ ఎంపీలు బీసీ డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. "24 గంటల్లోగా బీసీల అంశంపై కేంద్రం స్పష్టత ఇవ్వకపోతే బీజేపీ జాతీయ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, కమల్ ప్రసాద్, చతుర్భుజ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 29 రద్దు చేయాలి

**గ్రూప్ 1 అభ్యర్థుల నిరసనకు బీసీ ఆజాది ఫెడరేషన్ మద్దతు**




**ఏక్ దం న్యూస్, హైదరాబాద్:**
గ్రూప్-1 నియామకాల విషయంలో న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భవన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు నిరసన చేపట్టారు. ఈ నిరసనకు బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ, "జీవో 29 అమలుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోంది. కేవలం అగ్రవర్ణాల వారికి ఉద్యోగాలు కట్టబెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి అయ్యాక నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ కాంట్రాక్టులు అన్నీ అగ్రవర్ణాలకే కేటాయిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలానే, జీవో 54ను రద్దు చేసి జీవో 29ను అమలు చేయడం ద్వారా అణగారిన వర్గాలను విస్మరించే కుట్ర జరుగుతోందని, ఇది రెడ్ల రాజ్య స్థాపనకు సంకేతంగా అభివర్ణించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హక్కులను దుర్వినియోగం చేయడం సహించదగినది కాదని, ప్రభుత్వం వెంటనే జీవో 29ను రద్దు చేసి గ్రూప్ 1 నియామకాల్లో న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు నిజమైన అగ్రవర్ణ పేదలకు దక్కేలా సవరించాలి. లేకపోతే మేము మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా విద్యార్థుల పోరాటాన్ని ప్రారంభిస్తాం" అని సంజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-1 అభ్యర్థులు ప్రత్యూష రాథోడ్, దామోదర్, శేఖర్, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి తదితరులు పాల్గొన్నారు.